ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 09-06-2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వ్యవసాయాభివృద్ధితోనే భారతదేశం అభివృద్ధి దేశంగా మారుతుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు.

2. మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఆర్టీసి సంస్థకు పునర్జీవనం కలిగిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

3. సరికొత్త కంది వంగడాన్ని అంతర్జాతీయ పంటల పరిశోధన కేంద్రం (ఇక్రిశాట్) ఆవిష్కరించింది.

4. భారత వ్యోమగామి, భారత వాయుసేన నాయకుడైన శుభాంశు శుక్లా మరో నలుగురు వ్యోమగాములతో వెళ్లే AXIOM ఫోర్ - AX 4 మిషన్ రేపు సాయంత్రం అంతరిక్ష కేంద్రం నుంచి ప్రారంభం అవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

**VKSA:**

వ్యవసాయాభివృద్ధితోనే భారతదేశం అభివృద్ధి దేశంగా మారుతుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. రంగారెడ్డి జిల్లా , మంగళపల్లిలో జరిగిన వికసిత్ సంకల్ప్ అభియాన్ కార్యకమరంలో రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఆహార భద్రత, రైతుల ఆదాయ పెరుగుదల, భవిష్యత్ తరాల కోసం మట్టిని రక్షించే అంశాలపై మంత్రి ప్రసంగించారు. మట్టి నాణ్యతను అనుసరించి పంటలను వేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు.

శాస్త్రవేత్తల ఆవిష్కరణలు రైతులకు చేరాలని అన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచడం కోసం సంఘటిత వ్యవసాయ పద్ధతులను తయారు చేస్తున్నామని అన్నారు. అన్ని పంటలకు మద్దతు ధరను అందిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా హాజరైన రైతులు ఈ కార్యక్రమం పట్ల తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

సౌండ్ బైట్ ... రైతులు

MSL

**ఉప ముఖ్యమంత్రి భట్టి...**

మారిన పరిస్థితులకు అనుగుణంగా ఆర్టీసీ సంస్థ ని ఆధునికరిస్తున్నామ ని, తమ ప్రభుత్వం చొరవతోనే ఆర్టీసీ సంస్థ ఆర్థిక సమస్యల నుంచి బయటపడిందని ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు పథకంతో సంస్థకు పునర్జీవనం కలిగిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సూర్యాపేట బస్టాండ్ లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఎలక్ట్రికల్ బస్సులు ప్రారంభిం చారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ... మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం దేశంలో ఏ రాష్ట్రంలోను చేపట్టలేదనీ , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వినూత్న ఆలోచనలతో ఆర్టీసీని ముందుకు తీసుకుపోతున్నారనీ ప్రశంసించారు.

పిటిసి, సూర్యాపేట

## AXIOM-4 MISSION

భారత వ్యోమగామి, భారత వాయుసేనకు నాయకుడైన శుభాంశు శుక్లా మరో నలుగురు వ్యోమగాములతో వెళ్లే AXIOM ఫోర్ - AX 4 మిషన్ రేపు సాయంత్రం అంతరిక్ష కేంద్రం నుంచి ప్రారంభం అవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. భారతదేశ సంతతికి చెందిన శుభాంశు శుక్లా ఈ బృందానికి నాయకత్వం వహించడం భారతదేశానికి మరొక మైలురాయిగా

నిలుస్తుంది. ఈ వ్యోమనౌక అమెరికా ఫ్లోరిడా లోని నాసా కెన్నెడీ అంతరిక్ష కేంద్రం నుంచి భారత కాలమానం ప్రకారం రేపు సాయంత్రం 5 గంటల 52 నిమిషాలకు ప్రారంభమవుతుంది. ఈ మిషన్ కు గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా 2020 న ఎంపికయ్యారు. ఈ సందర్భంగా భారతదేశ మొట్టమొదటి వ్యోమగామి రాకేష్ శర్మ - శుభాంశు శుక్లాకు శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ లక్ష్య సాధనలో గెలుపొందాలని ఆకాంక్షించారు.

**NSD**

**PONGULETI:**

పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి , రెండు పడకల గృహ ల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... 50 లక్షల రూపాయలతో నేడు అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని , వీటిని మరో 10 రోజులలో పూర్తి చేస్తామని తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల కోసం గతంలో అమలవుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలు చేస్తున్నామని పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.

PTC, KMM

**SPECIAL FEATURE- 11 YEARS OF GOVT (T5P2)**
**NRT:**

సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం ధ్యేయంగా గత దశాబ్ద కాలంలో మన దేశంలో గొప్ప పరివర్తన వచ్చింది. కీలక రంగాల్లో గత 11 ఏళ్లుగా ప్రభుత్వం చేసిన కృషిపై ఆకాశవాణి వార్తా విభాగం ప్రత్యేక కథనాల సిరీస్ ను ప్రసారం చేస్తోంది. ఒకప్పుడు దూరంగా , విసిరేసినట్లుండే ఈశాన్య భారతం, ప్రగతి చిహ్నంగా మారిన వైనం గురించి.... ఈ కథనం, మీ కోసం.

**Voicecast:**

గత 11 ఏళ్ళుగా ప్రభుత్వం ఈశాన్య ప్రాంతంలో మౌలిక సదుపాయాలపై మాత్రమే కాదు , ప్రజలమీద కూడా దృష్టి పెట్టింది. ప్రధానమంత్రి- DevINE, ఈశాన్య ప్రత్యేక మౌలిక సదుపాయాల అభివృద్ధి పథకం , ఆకాంక్ష జిల్లాల కార్యక్రమం లాంటి చర్యలతో క్షేత్ర స్థాయిలో ప్రగతి వేగం పుంజుకుంది. వన ధన యోజన కింద మూడు లక్షల మందికి పైగా ఆదివాసీలకు సాయం అందింది. వ్యవస్థీకృత వ్యవసాయ-వాణిజ్యం కింద నాలుగు వందలపైగా రైతు ఉత్పత్తిదారుల సంస్థలతో రెండు లక్షల మందికి పైగా రైతులు లబ్ధి పొందారు. సేంద్రియ ఉత్పత్తులు, వంట నూనెలు , వెదురు, ఏరి పట్టు లాంటి సంప్రదాయ ఉత్పత్తులకు ఈశాన్య ప్రాంతం కేంద్రంగా ఆవిర్భవిస్తోంది. ఇక్కడి విద్య , ఆరోగ్య సూచీలు క్రమంగా మెరుగవుతున్నాయి. అక్షరాస్యత రేటు పెరిగింది. ఉల్లాస్ మిషన్ కింద మిజోరాం పూర్తిగా సాక్షరత సాధించింది. అస్సాం ప్రాచీన స్థలాలయిన మొయిదాం కి యునెస్కో గుర్తింపు లభించటం, సాంస్కృతిక ఉత్సవాలు , మ్యూజియం ప్రాజెక్టులతో ఈశాన్య ప్రాంతం ప్రపంచానికి సగర్వంగా పరిచయం అవుతోంది.

**NRT:**

ఇతిహాస పుటల్లో ఎక్కడో అజ్ఞాతంగా ఉండిపోయిన ఈశాన్య ప్రాంతం , ఇప్పుడు దేశ ప్రగతి చోదక శక్తుల్లో ఒకటిగా మారింది.

**--------Desk**

**PKG 2 - Economic, Social & Cultural Empowerment**
**(for 9th June - Evening Bulletin)**

BREAK....

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**PHONE TAPPING;**

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలకంగా ఉన్న తెలంగాణ మాజీ ప్రత్యేక దర్యాప్తు సంస్థ SIB అధిపతి ప్రభాకర్ రావు ఈరోజు సిట్ ముందు హాజరయ్యారు. 14 నెలల పాటు అమెరికాలో ఉన్న ప్రభాకర్ రావు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నిన్న స్వదేశానికి తిరిగి వచ్చారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో రిజిష్టర్ చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో A1 నిందితుడిగా చేర్చారు. హైదరాబాద్ కు చేరుకున్న అనంతరం మూడు రోజుల్లోగా సిట్ విచారణకు హాజరవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ మేరకు ఆయన విచారణకు హాజరయ్యారు. ఇంతకుముందే అరెస్ట్ కాబడి ప్రశ్నించబడ్డ సీనియర్ పోలీస్ అధికారుల వాంగ్మూలాల ఆధారంగా సిట్ అధికారులు కేసుకు సంబంధించిన ప్రశ్నలను తయారుచేశారు.

DESK

**RTC:**

తెలంగాణ ఆర్టీసీ ఈ రోజు నుంచి బస్‌పాస్ ఛార్జీలను 20 శాతం పెంచింది. సాధారణ ప్రజలతో పాటు, స్టూడెంట్ పాస్ లకు ఈ పెరుగుదల వహిస్తుంది. 1,150 రూపాయలు ఉన్న ఆర్డినరీ పాస్ ధరను 1,400 రూపాయలకు, 1,300 రూపాయలు ఉన్న మెట్రో ఎక్స్ ప్రెస్ పాస్ ధరను 1,600 రూపాయలకు , 1,450 రూపాయలున్న మెట్రో డీలక్స్ పాస్ లను 1,800 రూపాయలకు పెంచారు. ఈ పెరిగిన ధరలు ఈరోజు నుంచి అమలులోకి వస్తాయి.

SHANKAR

**రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు సౌండ్ బైట్**

రైతులు వ్యవసాయంలో తక్కువ యూరియాని వాడి , సాగు ఖర్చులు తగ్గించాలని , బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సంపత్ కుమార్ చెప్పారు . రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం, రాళ్ల పేట గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, అన్నదాతల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

సౌండ్ బైట్ ... డాక్టర్ సంపత్ కుమార్

పిటిసి, రాజన్న సిరిసిల్లా

**ICRISAT:**

సరికొత్త కంది వంగడాన్ని అంతర్జాతీయ పంటల పరిశోధన కేంద్రం (ఇక్రిశాట్) ఆవిష్కరించింది. తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా పటాన్చెరు శివారులోని ఇక్రిశాట్ 45 డిగ్రీల సెంటీగ్రేడ్లో ఉష్ణోగ్రతను తట్టుకొని, 125 రోజుల్లో ఎకరానికి 7 నుంచి 8 క్వింటాళ్ల కంది దిగుబడి వస్తుందని ఇక్రిసెట్ వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రకాష్ గంగిశెట్టి, సీనియర్ శాస్త్రవేత్త శృతి బేరియార్ తెలిపారు. సరికొత్త కంది వంగడం ICPV-25444 విత్తనంతో మెరుగైన దిగుబడి సాధించి , పప్పు ధాన్యాల్లో మన దేశం స్వయం సమృద్ధి సాధించవచ్చని అన్నారు.

PTC, SANGAREDDY

**WEATHER:**

రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రానున్న రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల ఒక మోస్తరు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఆ శాఖ తెలియజేసింది. రాష్ట్రంలో నైరుతి రుతు పవనాల ప్రభావం సాధారణంగా ఉందని తెలిపింది. గడిచిన 24 గంటల్లో కామారెడ్డి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైందని వాతావరణ కేంద్రం నివేదికలో తెలియజేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడా వర్షపాతం నమోదైందని పేర్కొంది.

**PN**

**ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు**

యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మండలంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు , కళ్యాణ లక్ష్మీ , షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఈరోజు

అందజేశారు. ఈ సందర్భంగా మండలంలో మొత్తం  163 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులు, అలాగే 445 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలు పేదలకు ఎంతో ఉపయోగపడు తున్నాయని,  ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అయిలయ్య తెలిపారు.

పీ టీ సీ, యాదాద్రి భువనగిరి

**KISHAN REDDY:**

అంతర్జాతీయంగా వైజ్ఞానిక రంగంలో భారతదేశం తన ప్రాముఖ్యతను చాటుకుంటోందనీ కేంద్ర బొగ్గు,  గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. జి- 7,  జి-20 వంటి ప్రపంచ వేదికలలో భారతదేశం ప్రాధాన్యత పెరుగుతోందన్నారు. ఇవాళ నాగోల్ బండ్లగూడలోని భూ వైజ్ఞానిక సర్వే సంస్థలో " 2025 తదుపరి తరం జియోఫిజిక్స్" అంశంపై అంతర్జాతీయ సదస్సును మంత్రి కిషన్ రెడ్డి, ఈటెల రాజేందర్ తో కలిసి ప్రారంభించారు.

PTC, MEDCHAL

**HARISH RAO:**

కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్ట్ నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ఏర్పాటు చేసిన  జస్టిస్  పీసీ ఘోష్ విచారణ కమీషన్ ముందు నీటి పారుదల శాఖ మాజీ మంత్రి హరీష్ రావు ఈ ఉదయం హాజరయ్యారు.

DESK

CLOSING ANNOUNCEMENT

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం.... తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటా 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

**KISHAN REDDY:** Union Minister for Coal and Mines Kishan Reddy emphasised growing importance of sustainability and emerging technologies in mineral exploration to achieve goals of Viksit Bharat. Speaking after inaugurating the two day "Next-Gen Geophysics 2025: Unlocking Earth's Hidden Treasures" conference at Geological Survey of India Training Institute (GSITI) in Hyderabad today, the Union Minister highlighted key initiatives, including establishment of the National Landslide Forecasting Centre and an MoU with Italy to enhance disaster preparedness. The minister praised GSI's 175-year legacy and urged geoscientists to adopt cutting-edge tools like AI and quantum computing for precise exploration. He cited the 10,300 crore rupees India AI Mission and 6,000 crore rupees National Quantum Mission as catalysts for innovation. Malkajgiri MP Eatala Rajender also spoke. Earlier in the day, Kishan Reddy and Rajender inaugurated two new hydrostatic drill rigs and the next-gen geophysics expo pavilion, which showcased advanced geophysical tools and AIenabled exploration technologies. PTC/MM 14

**WEATHER:** Thunderstorms accompanied by lightning and gusty winds are likely to occur at isolated places in all districts of the State during the next four days. Light to moderate rain or thundershowers is likely to occur at many places or at a few places over Telangana during next seven days. The southwest monsoon has been normal over State. Meteorological Centre said in its daily weather report today that heavy rainfall occurred at isolated places in Kamareddy district during the last 24 hours. Rain occurred at a few places over the State.PN 7

**TPCC:** Telangana Pradesh Congress Committee (TPCC) President and MLC Mahesh Kumar Goud, along with Transport and BC Welfare Minister Ponnam Prabhakar, met senior Congress leader and Ibrahimpatnam MLA Malreddy Ranga Reddy at his residence today to discuss concerns related to the recent cabinet expansion. Mahesh Kumar Goud emphasised that cabinet expansion was carried out with due consideration maintaining caste balance. He said the party understood MLA Ranga Reddy's expectations on a Ministerial position however the matter is in the notice of AICC in-charge Meenakshi Natarajan and Chief Minister Revanth Reddy. PN 8



**HARISH RAO:** Former Irrigation Minister T. Harish Rao this morning appeared before Justice Pinaki Chandra Ghose Commission of Inquiry on alleged irregularities in the execution of Kaleshwaram Lift Irrigation Project (KLIP). The former minister went to BRKR Bhavan in Hyderabad accompanied by senior

leaders. The Commission has earlier served notices to him, and BRS president & former Chief Minister Chandrashekar Rao, and Eatala Rajender — former Finance Minister and current BJP MP. Rajender appeared before the Commission on June 6. Chandrashekar Rao is likely to appear day after tomorrow. DESK 8

**PHONETAPPING:** SIB former chief Prabhakar Rao today appeared before SIT probing in the alleged phone tapping case. Prabhakar Rao returned from USA yesterday after staying there for 14 months. following the Supreme Court orders. He was named as primary accused in the phone tapping case registered at Punjagutta police station. The apex court had directed the former SIB chief to appear within three days before the SIT for questioning after arriving in Hyderabad. SIT officials have prepared a list of questions based on the statements recorded from senior police officers N. Bhujanga Rao, P. Radha Kishan Rao, G. Praneeth Rao and M. Tirupathanna who were previously arrested and questioned by SIT officials in connection with the case. DESK 10

**PM- SURVEY:** Prime Minister Narendra Modi has urged everyone to take part in survey on the NaMo App on India's growth journey over the last 11 years. In his social media post, Modi also shared a link of portal where anyone can take part in Jan Man Survey about India's growth journey over the last 11 years. NSD 4

**RTC:** The Telangana State Road Transport Corporation (TGSRTC) hiked bus pass fare of all the categories by nearly 20 per cent. The increase in the fare is applicable to the ordinary and student bus passes as well. According to reports, while the ordinary bus pass fare is likely to be increased from 1,150 rupees to 1,400 rupees, Metro Express pass is to be increased from 1,300 rupees to 1,600 rupees and Metro Deluxe bus pass to be increased from 1,450 rupees to 1,800 rupees. The new fares came in to force from today. SHANKAR 7



**BANDI SANJAY:** Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar laid the foundation stone for 36.3 crore rupees water improvement project under the AMRUT 2.0 scheme at Nallalabavi in Choppadandi town in Karimnagar district today. The initiative aims to provide safe and adequate drinking water to every household in Choppadandi Municipality. Accompanied by local MLA Medipally Satyam and former MLA Bodige Shobha, the Minister inaugurated the project that includes construction of a 46.21 km pipeline network, a 1500 KL elevated water reservoir, and water sump facilities. The project is expected to benefit 2,800 households. Speaking to the media on the occasion, Bandi Sanjay informed that 2.99 lakh crore rupees is being spent nationwide under the AMRUT

2.0 scheme, with 76,760 crore rupees as the Centre's share and the remaining among contributed by States and municipalities. PTC/KMN 12

**VKSA**: Speaking to Akashvani News, farmers attending Vikasit Krishi Samkalp Abhiyan at Mangalpalli village in Ranga Reddy District said the programme is very useful as they come to know latest methods in agriculture. They said farmers got opportunity to interact with scientists and got to know about new variety of seeds. (**SB- Sudhakar, Satyanarayana and Mallesh**) MSL 5

**ICRISAT:** In a landmark achievement, scientists at the International Crops Research Institute for the Semi-Arid Tropics (ICRISAT) have developed ICPV 25444—the world's first extreme heat-tolerant pigeonpea variety. Developed using the institute's groundbreaking speed-breeding protocol, this cultivar(Cultivated variety) matures in just 125 days and can thrive in temperatures as high as 45 degrees celsius. The photo- and thermo-insensitive cultivar has been successfully tested in Karnataka, Odisha, and Telangana, yielding up to 2 tons per hectare. This innovation marks a turning point in pulse cultivation, enabling pigeonpea to be grown even in the scorching summer, beyond the traditional kharif season. Talking to the media during the field visit today, Dr Himanshu Pathak, Director General, ICRISAT said the breakthrough is a shining example of how science, driven by urgency and purpose, can transform farming and address pulse shortages and climate challenges. PTC/SR 12



**AXIOM:** Indian astronaut and group captain of the Indian Air Force Shubhanshu Shukla is all set for his first journey to space aboard Space X's Axiom -4 mission tomorrow evening for a two week stay on the International Space Station. He will be piloting the mission aboard, setting yet another milestone for India. The flight from Nasa's Kennedy Space Centre, Florida, United States will begin the journey at 5.52 Indian Standard Time tomorrow. Group Captain Shubhanshu Shukla was selected for mission in 2020. He underwent rigorous training at various space centres and was nominated for this chosen journey as India's first astronaut to join International Space Station. In an exclusive interview with Akashvani News, India's first Astronaut Rakesh Sharma extended his best wishes to Shubhanshu Shukla for his upcoming space mission. NSD 11

**VKSA**: Union Agriculture Minister Shivram Singh Chowhan today said without agriculture growth, country cannot become a developed nation. Addressing farmers at the Vikasit Krishi Samkalp Abhiyan held at Mangalpalli in Rangareddy district, Union Minister emphasised on food security, increasing farmers income and protecting soil for future generations. He stressed on linking laboratories and land

for increasing agriculture growth. He asked farmers to choose cropping pattern depending on soil health. He wanted ideas of scientists should reach farmers.He said farmers will be extended support through Market Intervention System for ensuring support price especially vegetables like Tomato. He said integrated Farming system is being prepared to increase farmer's income. Earlier, State Agriculture Minister Tummala Nageswar Rao said all crops are being provided support price. MoS Agriculture Bhagirath Chowdgary was also present. MSL

**11 YEARS:** India has undergone a decade of remarkable transformation, driven by the principles of Seva, Sushasan, and Garib Kalyan. Akashvani News brings you a special feature on the Government's efforts over the last 11 years across key sectors. Today, we focus on the development journey of Northeast, a region once seen as distant, now standing tall as a symbol of connectivity and progress. Over the past 11 years, the Union Government has invested in the Northeast not just through infrastructure, but through people. Flagship schemes like PM-DevINE, the North East Special Infrastructure Development Scheme, and the Aspirational Districts Programme have accelerated progress at the grassroots. The region is also emerging as a hub for organic produce, edible oil, and traditional products like bamboo, agarwood, and Eri silk. NSD 11

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 9th JUNE, 2025**
**SDP:HR (Released at 17:44) PAGE NO: 05**

## HEADLINES

1. Union Agriculture Minister Shivram Singh Chowhan says without agriculture growth, country cannot become a developed nation.
2. Former Irrigation Minister Harish Rao appears before Justice Pinaki Chandra Ghose Commission of Inquiry on alleged irregularities in execution of Kaleshwaram Lift Irrigation Project (KLIP).
3. Union Minister for Coal and Mines Kishan Reddy says Science, sustainability and emerging technologies will play a pivotal role in mineral exploration to achieve goals of Viksit Bharat.
4. Indian astronaut Shubhanshu Shukla is all set for his first journey to space aboard Space X's Axiom -4 mission tomorrow evening for a two week stay on International Space Station.

## ORDER

LEAD VKSA – VKSA – HARISH RAO – KISHAN REDDY – PHONETAPPING – PM SURVEY -

## BREAK

RTC – 11 YEARS – AXIOM – TPCC – WEATHER – OTHER ITEMS IF ANY....